తెలుగు దినపత్రిక

# సిద్ధిపేట పవర్

ప్రతిక్షణం ప్రజల పక్షం



విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సీ ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్: 9866338848

www.siddipetpower.com




బుధవారం | 26-02-2025 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు | సంపుటి 01 | సంచిక 39 | వెల : 06 రూ


## నేడే కొమురవెల్లి

# మల్లన్నకు పెద్దపట్నం

సిద్ధిపేట పవర్ దినపత్రిక: ప్రముఖ శైవక్షేత్రం కొమరవెల్లి మల్లికార్జునస్వామి ఆలయం మహాశివరాత్రి పర్వదినానికి సంసిద్ధమైంది. శివనామస్మరణతో మారుమోగనున్నది. పరమశివుడి ప్రతిరూపంగా కొలవబడుచున్న కొమురవెల్లి మల్లన్నను దర్శించుకుని ఒక్కపొద్దులతో జాగరణ చేసేందుకు భక్తులు భారీగా తరలిరానున్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో స్వామివారికి మహాన్యాస పూర్వక అభిషేకంతో పాటు నిరంతరం అభిషేకాలు చేయనున్నారు. యాదవ పూజారుల ఆధ్వర్యంలో జానపద కళాకృతిలో యాదవ సంప్రదాయం ప్రకారం తోటబావి ప్రాంగణంలో పెద్దపట్నం వేసి స్వామివారికి కల్యాణం నిర్వహించనున్నారు. పెద్దపట్నం తిలకించడానికి ఆసక్తితో ఇంటిల్లిపాది హాజరుకానున్న క్రమంలో ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు.



### వైవిధ్యం.. మల్లన్న పెద్దపట్నం

మహాశివరాత్రిని పురస్కరించుకుని తోటబావి ప్రాంగణంలో వేసే పెద్దపట్నానికి వైవిధ్యం, విశిష్టత ఉన్నది. మల్లన్న వీరశైవుల ఆడబిడ్డ మేడలాదేవీతో పాటు యాదవుల ఆడపడుచైన గొల్లకేతమ్మను వివాహమాడిన తరుణంలో స్వామివారు ఇక్కడ రెండురకాలుగా పూజలందుకుంటారు. వీరశైవులు



బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా వేదమంత్రోశ్చరణలతో స్వామివారి కల్యాణం జరపగా యాదవ పూజారులు తమ ఆచారం ప్రకారం పంచవర్ణాలతో పట్నం వేసి కల్యాణం నిర్వహిస్తారు. పసుకు, కుంకుమ, తెల్లపిండి (వరిపిండి), సునేరు, పచ్చలను ప్రమదగణాలుగా సమ్మిళితం చేసి నిమ్మకాయతో చిత్రకన్ను నెలకొల్పి 43 వరుసలలో పట్నాన్ని వేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతారు. పట్నం వేయడానికి ముందు ఒగ్గు పూజారులు పల్లకీలో ఊరేగింపుగా స్వామివారిని తీసుకెళ్లి కోనేటిలో స్నానమాచరింపచేసి శుద్ధిచేసి గంగదీపంపెటి గంగతెప్ప వదులుతారు. మల్లన్న, కేతలమ్మ, మేడలాదేవిలకు నూతన వస్త్రాలను సమర్పించి సుంకు పడతారు. గొంగళిలో బియ్యం పోసి మైలపోలు తీస్తారు. స్వామివారు ధరించే త్రిశూలం, ఢమరుకాలను నెలకొల్పిన అనంతరం పెద్దపట్నం పైకి ఆవాహనం చేస్తారు. నలువైపులా నిమ్మకాయలు, గుమ్మడికాయలతో బలిహరణ చేస్తారు. తెల్లవారుజాము కాగానే గర్భాలయంలో నుంచి వీరశైవులు ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చి పట్నం చుట్టూ ప్రదక్షిణలు చేసి పట్నం తొక్కడం ప్రారంభించిన అనంతరం భక్తులు మల్లన్నను స్తుతిస్తూ పట్నంపై చిందేస్తూ తన్మయత్వం చెంది స్వామివారిని దర్శించుకుంటారు. పట్నాన్ని తిలకించి చిందేస్తే తమ కష్టాలు కడతేరతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.



### విస్తృత ఏర్పాట్లు: ఈవో రామాంజనేయులు

శివరాత్రిని పురస్కరించుకుని స్వామివారి దర్శనం, అభిషేకం, ఆర్జిత సేవల నిర్వహణతో పాటు తోటబావి ప్రాంగణంలో అర్ధరాత్రి రచించే పెద్దపట్నాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలిరానున్న నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టాం. ఆలయ పరిసరాలలో వీదిధీపాలు విరివిరిగా ఏర్పాటు చేయించాం. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాం. తోటబావి ప్రాంగణంలో బారికేడ్లు ఏర్పాటు చేశాం. స్వామివారి దర్శనం త్వరితగతిన అయ్యేలా చర్యలు తీసుకున్నాం.

### మహాశివరాత్రి, పెద్దపట్నం, సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

మహాశివరాత్రి, పెద్దపట్నం సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి బందోబస్తును 3 సెక్టార్లుగా విభజించడం జరిగింది



- టెంపుల్ ఆవరణ చుట్టుపక్కల దర్శన ప్రదేశాలు ఒక సెక్టరుగా
- తోటబావి పెద్దపట్నం వేసే ప్రదేశం రెండవ సెక్టార్
- పార్కింగ్ ప్రదేశాలు రెండవ సెక్టార్గా విభజించడం జరిగింది. ప్రతి ప్రదేశాన్ని పరిశీలించి భారీ కేటింగ్ తదితర అంశాల గురించి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయడం జరిగింది కంట్రాల్ రూంను ఏర్పాటు చేస్తున్నాం ప్రతి డిపార్ట్మెంట్ సంబంధించిన వారు కంట్రోల్ రూంలో అందుబాటులో వుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు విఐపి దర్శనం, శీఘ్ర దర్శనం, సాధారణ దర్శనం మూడు విభా మూడు విభాగాలుగా విభజించడం జరిగింది. పెద్ద తోట బావి పెద్దపట్నం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది, పార్కింగ్ ప్రదేశాలలో మరియు టెంపుల్ ఆవరణలో 80 సీసీ కెమెరాలతో 343, మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

### పార్కింగ్ ప్రదేశాలు

- తోటబావి సమీపంలో ఎడమవైపు చుట్టు కాంపౌండ్ వాళ్ళు ఉన్న ప్రదేశంలో విఐపి పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.
- చేర్యాల, కిష్టంపేట మరియు సిద్దిపేట, కొమురవెల్లి కమాన్ నుండి వచ్చే వాహనదారులు కొమురవెల్లి బస్టాండ్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.
- హైదరాబాద్, ప్రజ్ఞాపూర్, కొడకండ్ల, చిన్న కిష్టాపూర్ కొండపోచమ్మ టెంపుల్ నుండి వచ్చే వాహనదారులకు పెట్రోల్ పంపు వెనుక భాగమున, పద్మశాలి నిత్య కళ్యాణ సత్రం ఎడమ వైపు ఉన్న ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.
- పార్కింగ్ ప్రదేశాల్లో తప్ప ఇతర ప్రాంతాలలో ఎవరు వాహనాలు పార్కు చేసుకోవద్దు వాహనాలు టెంపుల్ ఆవరణలోనికి అనుమతి లేదు.
- శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి వాహనాలు పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేసి ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకుని వెళ్లాలని కమిషనర్ సూచించారు.

# రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న మంత్రి పొన్నం, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్





సిద్దిపేట పవర్ దినపత్రిక: సిద్దిపేట లో శ్రీ మహా రేణుకా ఎల్లమ్మ దేవి దేవాలయంలో అమ్మ వారిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అనంతరం సిద్దిపేట హనుమాన్ నగర్ లో రావి చెట్టు హనుమాన్ ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు తుంకుంటా నర్సారెడ్డి , పూజల హరికృష్ణ , చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇతర ముఖ్య నేతలు..

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేట్ శక్తులను ఓడించండి

## - నేను కామన్ మాన్ ను తనను గెలిపించాలి

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేట్ శక్తులను ఓడించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్ మీడియా సమావేశంలో మాట్లాడారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ఎంఎల్సి ఎన్నికల ప్రచారంలో తక్కువ జనం వచ్చారన్నారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయిన పర్వాలేదు అని అంటున్నాడు. గత ఎన్నికలలో సీఎం అభ్యర్థులను రేవంత్ రెడ్డి ఓడించేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్ రెడ్డికి పదవి గండం ఉంది, రాష్ట్ర ఇన్చార్జి లను మెయింటేన్ చేయడం కష్టంగా ఉందన్నారు. ఇటీవల జరిపిన జనాభా లెక్కలు తప్పుల తడకగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరి పై రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేసి పెట్టిందన్నారు. నేను కామన్ మాన్ నీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కార్పొరేట్ శక్తుల ను ఓడించండని , తనను గెలిపించాలని కోరారు.

# తెలుగు తప్పనిసరి.. ప్రభుత్వ ఉత్తర్వులు జారీ !

తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై రాష్ట్రంలోని పాఠశాలల్లో తెలుగు సబ్జెక్ట్ను తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సహా ఇతర బోర్డు పాఠశాలల్లో తెలుగు సబ్జెక్ట్ను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్గా పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. 9వ తరగతి విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరం నుంచి, 10వ తరగతి విద్యార్థులకు 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని విద్యాశాఖకు సూచించింది. ఈ మేరకు విద్యాశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది.

## ఇద్దరు బీజేపీ ఎంఎల్ సి

# అభ్యర్థుల గెలుపు ఖాయం

- ఎంపీ రఘునందన్ రావు.
- నిరుద్యోగులకు మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ
- నా గెలుపుకు మీరు కష్టపడితే మీకోసం ఆరు ఏండ్లు మీకోసం పని చేస్తా
- ఎంఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డి



సిద్దిపేట పవర్ దినపత్రిక: ఇద్దరు బీజేపీ ఎంఎల్ సి అభ్యర్థుల గెలుపు ఖాయమని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లాకేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్ లో పట్టభద్రులతో బీజేపీ ఎంఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డి, ఎంపీ రఘు నందన్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరికీ శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ ఎంఎల్ సి అభ్యర్థులను గెలుపును ఎవరు ఆపలేరు అన్నారు. ఇద్దరు బీజేపీ అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓటు తోనే గెలుస్తారని చెప్పారు. మిగతా పార్లమెంట్ లలో కంటే మెదక్ పార్లమెంట్ పరిదిలో ఎక్కువ ఓట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గతంలో గెలిచిన నాయకులు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో పంచన చేరారు. కానీ ఓటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదన్నారు. యితర పార్టీలో నాయకులను కొన్నట్టు బీజేపీ పార్టీ నాయకులను కొనలేరన్నారు.. రోశయ్య ధాటిని తట్టుకోలేక ఎన్టీఆర్ పెద్దల సభ ను రద్దు చేయాలని కేంద్రాన్ని కోరారు. 27ఏండ్ల తరవాత డిల్లి పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుందని చెప్పారు. బీసీ లలో ముస్లింలను రేవంత్ రెడ్డి కలిపిండని పేర్కొన్నారు. నూటికి 55శాతం బీసీ లు ఉంటే వారికి వాటా ప్రకారం మంత్రి పదవులు ఎందుకు ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎప్పుడు కూడా బీసీ నీ సీఎం చేయలేదు. కేంద్రమంత్రి పదవుల్లో బీసీ లకు మోడీ పెద్దపీట వేశారని అన్నారు. ఒక్క మైనార్టీ కూడా కాంగ్రెస్ మంత్రి పదవి ఇవ్వలేదని విమర్శించారు. నాకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఇద్దరు బీజేపీ ఎంఎల్ సి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అంజిరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సోమవారం సభలో బీజేపీ గెలుస్తుందని చెప్పకనే చెప్పారన్నారు. నిరుద్యోగులకు మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 14నెలలోనే ప్రజల విశ్వాసాలను కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మండి పడ్డారు. నా కోసం మూడు రోజులు కష్టపడితే నేను ఆరు ఏండ్లు మీ కోసం కష్టపడత మీకు అండగా ఉంటానన్నారు. ఎంఎల్ సి జీతం నుండి వచ్చే డబ్బులను పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఇంచార్జి లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు. బైరి శంకర్, కోడూరు నరేష్, విబిషన్, కొత్తపల్లి వేణు, బాసంగారి వెంకట్, హైందవి, ఉమారాణీ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు..

# శివరాత్రి ఏర్పాట్లపై మంత్రి సమీక్ష

- ఆలయాల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలన్న కొండా సురేఖ
- తాగునీటి వసతి, విద్యుద్దీపాల అలంకరణ వంటి ఏర్పాటు చేయాలన్న మంత్రి
- సమన్వయం కోసం ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలన్న మంత్రి

రేపు మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శైవాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ మంత్రి కొండా సురేఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శివరాత్రి సందర్భంగా ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేములవాడ, కాళేశ్వరం, కీసర, ఏడుపాయలు, రామప్ప, పానగల్లు, పాలకుర్తి, వరంగల్ వేయి స్థంభాల గుడి, కాశిబుగ్గ శివాలయం, భద్రకాళి ఆలయం తదితర దేవాలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయా దేవాలయాల్లోని ఏర్పాట్లపై అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్ర హెూమం, ప్రవచనాలతో పాటు క్యూలైన్ మేనేజ్‌మెంట్, తాగునీటి వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, విద్యుద్దీపాల అలంకరణ, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్లు వంటి వాటిని ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాలను సమన్వయం చేయడానికి హైదరాబాద్‌లోని ఎండోమెంట్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోన్ని అన్ని దేవాలయాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి అన్నారు



# నేడు మోడీతో రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో భేటీ కానున్నారు. . బుధవారం ఉదయం 10:30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరుడు శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి, ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) కార్యదర్శి శేషాద్రి, రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) జితేందర్‌తో కలిసి ప్రధానిని కలవనున్నారు. పెండింగ్ లో ఉన్న పలు అంశాలపై ప్రదానితో ఈ భేటీలో చర్చించనున్నారు. కాగా, దీనికోసం రేవంత్ నేటి సాయంత్రం హైదరాబాద్ నుంచి విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.



సిద్దిపేట పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని లండన్ కిడ్స్ పాఠశాలలో ముందస్తుగా మహాశివరాత్రి వేడుకలు శివుడు పార్వతి అలంకరణలో చిన్నారులు.



# నిరుద్యోగులకు, ఉద్యోగులకు అండగా నిలుస్తా

- ద్యారంగ సమస్యలను పరిష్కరిస్తా
- ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తా
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి దేవునూరి రవీందర్




సిద్దిపేట పవర్ దినపత్రిక: నిరుద్యోగులకు అండగా నిలుస్తూ, వారి పక్షాన ప్రభుత్వంతో పోరాడుతానని ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి దేవుని రవీందర్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో దేవునూరి రవీందర్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఉచితంగా న్యాయ సేవలు అందించానన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన పోరాడుతూ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వంతో పోరాడి ఫ్యాక్టరీలు, ఇతర సంస్థలలో ఏర్పాటు చేసే విధానం కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నిరుద్యోగ భృతిని కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు చదువుకొని అవకాశం కల్పించే విధానం పోరాడుతానన్నారు. పోటీ పరీక్షల్లో నిరుద్యోగులకు ఉచితంగా దరఖాస్తు చేసుకునే విధానం పోరాడుతానన్నారు. పట్టభద్రుల ఉద్యోగం పొందాక వారికి పెన్షన్ విషయంలో గానీ ఇలాంటి రాజీ లేకుండా ఉండే విధంగా పోరాడుతానన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేసే విధంగా మండలిలో తన గొంతును వినిపిస్తానన్నారు. 317 జీవో బాధితులకు అండగా ఉంటానన్నారు. నేను ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేర్చుతానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులు, పట్టభద్రుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే నిరాహార దీక్షకు కూడా వెనకాడనన్నారు. అందువలన ఎమ్మెల్సీ నియోజకవర్గంలోని పట్టబద్రులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎర్ర సాగర్, రాజలింగం, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగంలో బురద తీయడం సవాలే అంటున్న నిపుణులు

- 11వ కిలోమీటర్ నుండి 13.50 కిలోమీటర్ వరకు బురద
- 11.50 కిలోమీటర్ వరకు వెళ్లి వెనక్కి వచ్చిన రక్షణ సిబ్బంది
- కన్వేయర్ బెల్టుతో బురదను తొలగించాలని భావిస్తున్న సహాయక సిబ్బంది




ఎస్ఎల్‌బీసీ సొరంగంలో బురద పరిస్థితిని జీఎస్ఐ, ఎన్డీఆర్ఎఫ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ బురదను బయటకు తీయడం సవాలేనని నిపుణులు భావిస్తున్నారు. ఈ సొరంగంలో చాలా మేరకు బురద పేరుకున్నట్లుగా నిపుణులు భావిస్తున్నారు. బురదతో పాటు అధిక నీరు సహాయక చర్యలకు ఇబ్బందికరంగా మారింది. 11వ కిలోమీటర్ నుండి 13.50 కిలోమీటర్ వరకు బురద పేరుకుపోయి ఉందని గుర్తించారు. వివిధ ఏజెన్సీలకు చెందిన రక్షణ బృందాలు 11.50 కిలోమీటరు వరకు వెళ్లి వెనక్కి వచ్చాయి. సొరంగం 13.50 కిలోమీటర్ వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ ఉంది. 11.50 కిలోమీటర్ నుండి ఎయిర్ సప్లై పైప్ లైన్ వ్యవస్థ ధ్వంసమైనట్లుగా గుర్తించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో 200 మీటర్ల వరకు 15 అడుగుల ఎత్తులో బురద ఉందని నిపుణలు గుర్తించారు. అలాగే, సొరంగంలో 3,600 నుండి 5,000 లీటర్ల మేర నీటి ఊట ఉన్నట్లుగా గుర్తించారు. ప్రస్తుతం 10 వేల క్యూబిక్ మీటర్ల బురద ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. బురదను బయటకు తీయడం సవాలుగా మారినప్పటికీ, కన్వేయర్ బెల్టుతో బయటకు తీయాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కన్వేయర్ బెల్టుకు మరమ్మతులు చేస్తున్నారు. రేపు సాయంత్రానికి మరమ్మతులు పూర్తయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. కన్వేయర్ బెల్టుతో గంటకు 800 టన్నుల బురదను బయటకు తోడే అవకాశం ఉంది.

# వేల్ఎల్బీసీ టన్నెల్ వద్దకు బీఆర్ఎస్ బృందం



హైదరాబాద్: సహాయ కార్యక్రమాలకు ఆటంకం కలిగించకూడదనే ఉద్దేశంతో తాము ఇంతవరకూ ఎస్ఎల్బీసీ టన్నెల్ కూలిన ప్రాంతానికి వెళ్లలేదని చెప్పారు బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు. ఈ నేపథ్యంలోనే అక్కడి పరిస్థితులను తెలుసుకోవడం కోసం తమ పార్టీ బృందం గురువారం ఆ ప్రాంతానికి వెళ్లనున్నట్లు తెలిపారు. తమ పర్యటన బృందానికి ఎటువంటి ఆటంకాలు కలిగించవద్దని పోలీసులను కోరారు. తాము శాంతియుత పద్ధతుల్లోనే అక్కడికి వెళ్లి అధికారుల నుంచి అక్కడ పనిచేసే సిబ్బంది నుంచి వివరాలు సేకరించేందుకే వెళ్తున్నామని చెప్పారు. ఇది రాజకీయ పర్యటన కాదని, ఈ విషయాన్ని గమనించి అక్కడ ఉన్న అందరూ తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.